డెవలప్‌మెంట్ వాచ్

బడి... బాగుబాగు


హెచ్‌సీ వెంకటాపురం జెడ్పీ పాఠశాలలో అతిశుభ్రంగా ఉన్న టాయ్‌లెట్స్


కళకళలాడుతున్న కరాస జీవీఎంసీ స్కూల్


శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో బెంచీలపై కూర్చుని చదువుకుంటున్న విద్యార్థులు (ఫైల్)


మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోధన (ఫైల్)

కార్పొరేట్‌ను తలదన్నేలా మౌలిక వసుతులు సమకూరాయి. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్యా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగానే నాడు- నేడు పథకం కింద విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో పాఠశాలల రూపు రేఖలను సమూలంగా మార్చా రు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వసతులు కల్పించారు. పిల్లల చదువుకు కావాల్సిన వస్తువులను విద్యాకానుక పేరుతో అందిస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జగనన్న గోరుముద్ద పేరుతో పౌష్టికాహారం అందిస్తున్నారు. రోజుకో మెనూతో పాటు కోడిగుడ్డు, రాగిజావ, చెక్కీ అందజేస్తున్నారు. దీంతో పిల్లలు ఆడుతూ పాడుతూ పాఠశాల మెట్లెక్కి సంతోషంగా విద్యనభ్యశిస్తున్నారు.

– గోపాలపట్నం/విశాఖ విద్య/మల్కాపురం

అందుకే ధైర్యంగా ఓటు అడుగుతున్నాం

- మా మేనిఫెస్టోలో ఎంతో నిజాయితి
- ప్రజల విశ్వాసం గెలుచుకుంది
- సంక్షేమ పథకాలకు జై కొడుతున్న ప్రజలు
- వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే
- 89వ వార్డులో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్
- 89వార్డులో విస్తృతంగా ప్రచారం


మహిళకు వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో వివరిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్


పదో తరగతి విద్యార్థినితో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

గోపాలపట్నం: మేనిఫెస్టో అంటే రాష్ట్ర ప్రజల ఐదేళ్ల భవిష్యత్తు..ఏ పార్టీ అయినా వందశాతం మేనిఫెస్టో అమలు చేస్తేనే అది ప్రజల మెచ్చిన ప్రభుత్వం అంటారు. గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసింది. అందుకే ధైర్యంగా ఓటు అడుగుతున్నామని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 89వ వార్డు డీఏఆర్ నగర్‌లో గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి వీధిలోనూ ఆడారికి ఘన స్వాగతం లభించింది. ఆప్యాయంగా పలకరిస్తూ.. స్థానికులతో మాట్లాడుతూ... ప్రచారాన్ని కొనసాగించారు. వృద్ధులు పడిన పింఛను కష్టాలను తెలుసుకున్నారు. వచ్చేది మన ప్రభుత్వమే..పింఛను కష్టాలు ఇక ఉండవు..ఎప్పటిలాగే వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీనే తలుపుతట్టి మరీ పెన్షన్ అందిస్తారు..మీరు చేయాల్సిందల్లా చంద్రబాబుకు బుద్ధి వచ్చేలా ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావాలని ఆడారి అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రజల బాగోగులు స్వయంగా తెలుసుకుంటున్న ఏకైక ప్రభుత్వం మాదేనని ఆనంద్‌కుమార్ తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో జగనన్న ప్రతినిధిగా తాను పోటీ చేస్తున్నానని ఆశీర్వదించాలని కోరారు. ఆడారి ఆనంద్‌కుమార్ ద్వారా సాయం పొందిన వాళ్లతోపాటు ప్రజలు ఆయనకు మద్దతుగా మాట్లాడారు. ఆపదలో ఉన్నవారందరికో సాయపడ్డారని, అనారోగ్యానికి గురైనవారికి భరోసాగా నిలిచిన మిమ్మల్ని తప్పక గెలిపించుకుంటామని ఆయా వార్డుల్లో ప్రజలు ఆడారి ఆనంద్‌కుమార్‌కు చెప్పారు. ఓ విద్యార్థితో ఆడారి ఆనంద్ కాసేపు ముచ్చటించారు. ఏం చదువుతున్నావ్..అని ప్రశ్నించగా..పదోతరగతికి వచ్చానని, జగన్ మావయ్య అందిస్తున్న అమ్మ ఒడితో చక్కగా చదువుకుంటున్నానని చెప్పింది. ఇలా ప్రతీ ఇంటా సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ అంతా జగనన్న పార్టీకే ఓటు వేస్తామని చెబుతుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. పేదలు మాటకు కట్టుబడేవారని, విలువలున్నవారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మి పోటీ చేస్తున్నామని, తమను గెలిపించాలని కోరారు. ప్రచారంలో వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, వార్డు ఇన్‌చార్జ్ దొడ్డి కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మళ్ల శ్రీనివాసరావు, కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వార్డుల్లో ప్రచార హోరు


ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు


62వ వార్డులో మేనిఫెస్టోను వివరిస్తున్న వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు


నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పీవీ సురేష్


40వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు

మల్కాపురం/సింథియా : సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపు కోరుతూ ఆ పార్టీకి చెందిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు సోమవారం ఉదయం, సాయంత్రం వేళల్లో విస్తృతంగా ప్రచారం సాగించారు. 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ యాదవ్ ఆధ్వర్యంలో వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఓ చిన్నారిని ముద్దాడారు. అనంతరం తన ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇదే వార్డులో పార్టీ మహిళ నేతలు డోర్ టూ డోర్ వెళ్లి ప్రచారాన్ని చేపట్టారు. అలాగే పారిశ్రామిక ప్రాంత నాయీ బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో 60,61వ వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు.

ఆనంద్ గెలుపు కోసం విస్తృత ప్రచారం


ఓటు అభ్యర్థిస్తున్న శ్రీధర్, ఆడారి మాలతి

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్ కుమార్‌ను గెలిపిస్తే, సంక్షేమ పథకాలు ఇంటికే వస్తాయని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లాకృష్ణ అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్‌కుమార్, బొత్స ఝాన్సీ గెలుపు కోరుతూ సోమవారం 52వ వార్డు మర్రిపాలెం వుడా లే అవుట్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి మాలతి కూడా పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, బీఎల్ఏలు, వార్డు స్థాయి నాయకులు, మహిళా నాయకులతో కలిసి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పశ్చిమ నియోజకవర్గంలో ఈసారి వైఎస్సార్ సీపీ గెలవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీధర్, అల్లా కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. వచ్చే ఐదేళ్లు కూడా ఆ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 52వ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ, జి.రామకృష్ణ, జియ్యాని విజయ్ కుమార్, మహిళా నాయకురాలు శ్రీదేవి వర్మ, వుడా లే అవుట్ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌ను నమ్మం

- రాజీనామా చేసిన వలంటీర్లు


రాజీనామా పత్రాలను చూపుతున్న వలంటీర్లు

సింథియా : నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తుంటే తమపై ప్రతిపక్షాలు నిందలు వేసి అసత్య ప్రచారాలను చేస్తున్నారని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సోమవారం 63వ వార్డు క్రాంతినగర్‌కు చెందిన వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. వలంటీర్లను ఇంత క్షోభకు గురి చేసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు తాము గెలిస్తే వలంటీర్లను కొనసాగిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అటువంటి వారిని నమ్మే పరిస్థితి లేదని, స్వచ్ఛందంగా రాజీనామా చేసి తిరిగి జగన్‌ను గెలిపించుకుంటామన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డులో మంగళవారం నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు పిలుపునిచ్చారు. గోపాలపట్నంలో ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ర్యాలీలో కార్యకర్తలు, అభిమానులు పాల్గోవాలని కోరారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొనే ఈ ర్యాలీ మంగళవారం సాయంత్రం మేహాద్రి గెడ్డ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ర్యాలీ బయలు దేరుతుందని తెలిపారు. ఇక్కడి నుంచి వెంకటాపురం, ఎస్సీ బీసీ కాలనీ, పద్మనాభనగర్ మీదుగా అజంతా పార్క్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందని ఆ తరువాత నుంచి పాదయాత్ర చేస్తారని తెలిపారు. శ్రీనుబాబు నగర్, శ్రీరామ్‌నగర్, ప్రశాంతినగర్ వరకు ఉంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ పాల్గొన్నారు.

కేంద్రం దిగొచ్చేవరకు ‘ఉక్కు’ ఉద్యమం

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తగదని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం దిగొచ్చి, స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామని ప్రకటించేవరకు దీక్షలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1179వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ చెందిన పలువురు కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు. కార్మికులను ఉద్దేశించి పోరాట కమిటీ నాయకుడు ఆదినారాయణ మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కార్మికులు అహర్నిశలు శ్రమించి అభివృద్ధి పథంలో నడిపిస్తే, అటువంటి సంస్థను కేంద్రప్రభుత్వం కుటిల రాజకీయాలతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని చూడడం అన్యాయమన్నారు.

గణబాబు ప్రవర్తనతో విసిగిపోయా


పార్టీలోకి రమేష్‌ను ఆహ్వానిస్తున్న ఆనంద్‌కుమార్

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేత రమేష్

సింథియా: పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీకి షాక్‌ల మీద షాకులు తగులుతున్నాయి. పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గణబాబు ప్రవర్తనతో విసిగిపోయిన నేతలు వరుసగా వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారు. 63వ వార్డుకు చెందిన దిబ్బ రమేష్ అతని అనుచరులతో వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోమవారం ఆయన కార్యాలయంలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టీడీపీ ఎమ్మెల్యే గణబాబు ప్రవర్తనతో విసిగిపోయాయమని, గెలిచిన తరువాత నియోజకవర్గాన్ని, ప్రజలను పట్టించుకోలేదని రమేష్ ఆరోపించారు. గణబాబుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ఏం చేశారని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. మంచి మనసున్న ఆడారికి మద్దతు తెలియజేస్తూ ఆయన విజయానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మూడు జిల్లాల ట్రేడ్ యూనియన్ ఇన్‌చార్జ్ కలిదిండి బద్రీనాథ్, 63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ పిలక రామ్మోహన్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాధుల సురేష్, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రేమానురాగాలు గుండెల్లో పెట్టుకుంటా


మాట్లాడుతున్న ఆడారి ఆనంద్ కుమార్

గోపాలపట్నం: జీవీఎంసీ 91 వార్డు బాజి జంక్షన్ ఎస్సీ కాలనీలో తోటపోలమాంబా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. అసోసియేషన్ సభ్యులు భారీ గజమాలను క్రేన్ సాయంతో వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికులు గుమ్మడికాయతో దిష్టి తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు చూపిస్తున్న అభిమానం తానెప్పుడూ మర్చిపోనని అన్నారు. ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, చెంగల హరినాథ్, ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణ కుమారి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి సామాజిక వర్గానికి పెద్దపీట


సమావేశంలో మాట్లాడుతున్న గురుమూర్తిరెడ్డి, చిత్రంలో ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు.మంత్రి పదవుల్లో, వివిధ కార్పొరేషన్ పదవుల్లో సముచిత స్థానంతో గౌరవించిందన్నారు. పారిశ్రామిక ప్రాంత రెడ్డి సామాజిక వర్గంతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నక్కవాని పాలెం వద్ద పార్టీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆడారి ఆనంద్ పాల్గొన్నారు. ప్రజాదారణ ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలను భారీ మెజార్టీతో రెడ్డి సోదరులంతా గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో 63వ వార్డు పార్టీ ఇన్‌చార్జ్ పిలక రామ్మోహన్‌రెడ్డి (రాము)వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మిరెడ్డి, నాయకులు నూకరెడ్డి, గొాదేశి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.